ప్రకాశం జిల్లా తేది:11.10.2022

**దర్శి సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించిన గుంటూరు రేంజ్ డి.ఐ.జీ శ్రీ డాక్టర్ సీ.యం.త్రివిక్రమ్ వర్మ ఐపిఎస్ గారు మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు**

**గ్రేవ్ కేసుల దర్యాప్తు విధానాలపై పోలీసులకు దిశానిర్దేశం చేసిన డి.ఐ.జీ గారు**

**క్షేత్ర స్థాయిలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు మహిళా పోలీసులు కళ్ళు, చెవులు వలె పనిచేయాలి: గుంటూరు రేంజ్ డి.ఐ.జీ గారు**

వార్షిక తనిఖీల్లో భాగంగా గుంటూరు రేంజ్ డి.ఐ.జీ డాక్టర్ శ్రీ సియం త్రివిక్రమ్ వర్మ ఐపిఎస్ గారు మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ గారు దర్శి సర్కిల్ ఆఫీస్ ను సందర్శించారు. ముందుగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, సర్కిల్ కార్యాలయ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

దర్శి సర్కిల్ పరిధిలో నమోదైన మర్డర్, రేప్, POCSO, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, NDPS మరియు ఇతర గ్రేవ్ కేసులను సమీక్షించారు. సర్కిల్ పరిధిలో ఉన్న దర్శి, తాళ్లూరు, ముండ్లమూరు పోలీసు స్టేషన్లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న గ్రేవ్ కేసులను, క్రైమ్ రికార్డ్స్ ను, కేసు డైరీలు మరియు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రేవ్ కేసుల యొక్క నమోదు,పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి ఆరా తీసి సదరు కేసులలో దర్యాప్తు విధానాలపై పోలీసులకు డీఐజీ గారు దిశానిర్దేశం చేసారు.

ఈ సందర్భంగా డిఐజి గారు మాట్లాడుతూ జిల్లాలో నేరాల కట్టడికి గట్టి చర్యలు తీసుకుంటున్నామని, నేరాలకు పాల్పడే రౌడీ షీటర్ల కదలికలు మరియు కార్యకలాపాలపై నిఘా ఉంచామని, రేప్ మరియు పోక్సో కేసులలో త్వరగా ట్రయల్ పూర్తి నిందితులకు శిక్ష పడేలా కృషి చేస్తున్నామని, నాటు సారా తయారీ, సరఫరా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతూ నాటుసారా తయారీదారులపై PD యాక్ట్ కూడా ప్రయోగిస్తున్నామని, భూ వివాదాలు, పాత గొడవలు మొదలైన వాటిపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

రేంజ్ పరిధిలో యాక్సిడెంట్స్ నివారణకు ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ప్రాణాంతక ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని, రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి పోలీస్ శాఖ రెవెన్యూ, ఆర్ & బి మరియు ఇతర శాఖలతో కలిసి సమిష్టి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం సంభవించి ఎవరైనా మరణించినట్లయితే వెంటనే డిఎస్పి, సీఐ లు స్వయంగా ప్రమాద స్థలానికి వెళ్లి

ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని మరలా ఆ ప్రదేశాల్లో యాక్సిడెంట్లు జరగకుండా గట్టి నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

సర్కిల్ పరిధిలో గ్రామ/వార్డ్ సచివాలయ మహిళా పోలీస్ లతో మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పాత నేరస్తుల యొక్క పూర్తి వివరాలు, నేరాలు జరిగే ప్రాంతాలు గురించి, నాటుసారా తయారీ, అసాంఘీక కార్యకలాపాలు తదితర విషయాలపై సమాచారం సేకరించాలని, గ్రామాల్లో సివిల్ వివాదాలు, భూతగాదాలు/వివాదాలు, రాజకీయ గొడవలు, ఆర్ధిక వివాదాలు మొదలైన వాటిని గుర్తించి ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియపరుస్తూ శాంతిభద్రతలు స్థాపనలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామాలు/ వార్డుల్లో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు కళ్ళు, చెవులు వలె పనిచేయాలని సూచించారు.

తదుపరి DIG గారు మరియు ఎస్పీ గారు సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటి సిబ్బంది అందరూ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉంచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో దర్శి డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, DSB DSP బి.మరియాదాసు గారు, దర్శి సిఐ రామకోటయ్య, పొదిలి సిఐ సుధాకర్, త్రిపురాంతకం సీఐ యం. రాంబాబు, దర్శి సర్కిల్ ఎస్సైలు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.




PRAKASAM
POLICE


PRAKASAM POLICE
దర్శి సర్కిల్ ఆఫీస్
PRAKASAM
POLICE


PRAKASAM POLICE





